Regd. No. HNL 88.

12 పేజీలు 75 పైసలు

25-3-1983 శుక్రవారం

ఇంద్రధనస్సు రంగుల్లో
వన్నెచిన్నెల వస్త్రాలున్నాయి
ఒకసారి విచ్చేయండి
VIMAL
విమల్ శిల్క్ హౌస్
కావలీది- నెల్లూరు-1
ఫోన్ : 5420

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 54 సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 12

SUGUNA
అత్యుత్తమమైన మోటార్లు
సుగుణా
మన్నికగల పంపుసెట్లు,
సుగుణా
Phone: 5189 Res. 5153
M/s మూర్తి ఇంజినీరింగ్ కం.
మనేదారుపేటరోడ్డు, నెల్లూరు-1.

# వెంకటస్వామి బ్లాక్ మెయిల్ చేస్తున్నాడా?

★ హైదరాబాదు లేఖ ★

రాష్ట్రంలో కాంగ్రెస్(ఐ) అధికారాన్ని కోల్పోయి మూడునెలలకుపైగా దాటింది. 35 సంవత్సరాలుగా అవిచ్ఛిన్నంగా పరిపాలించిన ఆ పార్టీని ప్రజలు ప్రతిపక్షస్థానంలో కూర్చోపెట్టి తెలుగుదేశం పార్టీకి అధికారాన్ని సంక్రమింపజేశారు. ఇంత జరిగినప్పటికీ కాంగ్రెస్‌వాదుల ప్రవర్తనల్లో తేడా కనిపించడంలేదు. ఎందువల్ల ప్రజలు తమపై ఆగ్రహించారనే విషయంపై వారు ఆత్మ పరిశీలన చేసుకోవడంలేదు. ఏదో ఒక అద్భుతం జరిగి తెలుగుదేశంపార్టీ పడిపోయి తాము తిరిగి అధికారంలోకి వస్తామని 'దింపుడు కళ్ళం ఆశతో' కలలు కంటున్నారు. అయితే ప్రజలు తమపైతిరిగి నమ్మకాన్ని పెంచుకొనేందుకు ముందుగా తమ ఇంటిని చక్కదిద్దుకోవాలనే సత్యాన్ని వారు గుర్తించినట్లు కనిపించడంలేదు.

కాంగ్రెస్ (ఐ) ఓడిపోవడానికి ఆ పార్టీలోని ముఠాతత్వాలు ప్రధానంగా దోహదంచేశాయి. పార్టీలో లెక్కలేనని



దిగిరాను,
దిగిరాను.

ముఠాలు, వర్గాలుఏర్పడి ఒకరిపై మరొకరు ప్రాబల్యానికి యత్నించినందువల్లనే పతనం సంభవించింది. ఇంట్లో ఎన్ని తగాదాలున్నా బయటినుంచి శత్రువుదాడిచేస్తే ఇంట్లోవారంతా ఏకమై పోరాడుతారు కాని విచిత్రమేమిటంటే కాంగ్రెస్(ఐ)వారు అధికారంలో ఉన్నప్పుడేకాదు అధికారాన్ని పోగొట్టుకొని ప్రతిష్ఠ దిగజారిన తరుణంలోకూడా పరస్పరం కలహించుకుంటున్నారు. ప్రజలు ఆలోచించే స్థాయికెదిగారని, ప్రతిపక్షంలో కూర్చున్నప్పటికీ తమ కార్యకలాపాలను ఒక కంట కనిపెడుతున్నారనే విషయాన్ని వారు గమనించడంలేదు. వారి పాతవ్యవహారసరళిలో ఎటువంటి మార్పురాలేదు.

లెజిస్లేచర్‌పార్టీ నాయకుని ఎన్నికలోనూ, పి.సి.సి. పునర్వ్యవస్థీకరణలోనూ, పార్టీలో చెలరేగుతున్న కలహాలను ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు. శాసనసభా పార్టీనాయకుడిగా మదన్ మోహన్‌ను ఎంపికచేయడం చాలామందికి ఇష్టంలేదు. మాజీముఖ్యమంత్రి అంజయ్య తానేనాయకత్వంవహించాలని ఆశపడ్డారు. డాక్టర్ చెన్నారెడ్డివర్గం ఆ పదవిని తమ వర్గానికి దక్కించుకోవాలని, విఫలంగా పోరాడింది. అయితే పార్టీ అధిష్ఠానవర్గం శ్రీ విజయభాస్కరరెడ్డికి ఎ.పి.కి బాధ్యత అప్పగించింది. ఆయన అధ్యక్షతలో ఆయన తన సన్నిహితుడైన మదన్‌మోహన్‌ను ఎంపికచేశారు. అందువల్ల చెన్నారెడ్డివర్గంవారు విజయభాస్కర రెడ్డికి వ్యతిరేకపక్షమైన పెండేకంటి వెంకటసుబ్బయ్య వర్గంవారు కుతకుతలాడిపోతున్నారు. ఉభయసభల నాయకులను నామినేట్ చేయడంవరకే విజయభాస్కరరెడ్డికి బాధ్యత వుందని, ఉపనాయకులనుకూడా నామినేట్‌చేసే అధికారం ఆయనకులేదని, ఆయన కేంద్రమంత్రిగావుండి కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ ఛైర్మెన్‌గావుండడమేమిటి అని వారు నిలేసి అడిగారు.

అందుకు పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ కె. వెంకటస్వామికూడా వంతపాడుతున్నట్లు తెలుస్తున్నది. ఎందుకంటే విజయభాస్కర రెడ్డికి కేంద్రంలో మంత్రిపదవి యివ్వడంవల్ల ఆయనకు గర్వంగావుందని వినికిడి. వెంకటస్వామి అభిప్రాయం ప్రకారం రాష్ట్రంలో పార్టీ ఓడిపోవడానికి విజయభాస్కరరెడ్డి ప్రధానకారకుడు. అటువంటివ్యక్తికి కేంద్రంలో పదవినిచ్చి పి.సి.సి. పునర్వ్యవస్థీకరణపేరిట తనను మాత్రం అధ్యక్షపదవినుంచి తప్పించాలనుకుంటున్నారని ఆయన ఆక్రోశం వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి ఓడిపోవడంలో విజయభాస్కరరెడ్డికి బాధ్యత లేదని

—కొరవ 8 పేజీలో

20-3-83 తేది అడ్మిషన్లు ప్రారంభింపబడిన

## నెల్లూరు సెంట్రల్ స్కూల్

గాంధీనగర్ - నెల్లూరు

ఉన్నత ప్రమాణాలతో నడవాలని ఆకాంక్షిస్తూ, మా హృదయపూర్వక

శుభాకాంక్షలు తెలుపుతున్నాము

దామవరపు రఘునాథరెడ్డి, దామవరపు అశోక్‌కుమార్‌రెడ్డి
శ్రీ రామాంజనేయ రా & బాయిల్డ్ రైస్‌మిల్.
వనలాక్‌పేట, నెల్లూరు

జె. వి. రెడ్డి
నెల్లూరు ఫైనాన్సు కార్పొరేషన్,
అరవిందోనగర్, నెల్లూరు

పొన్నలూరు సీతారామిరెడ్డి, కె. విజయకుమార్‌రెడ్డి,
రాఘవ కన్‌స్ట్రక్షన్స్, నెల్లూరు.

# ఆవాహనా లేదు- విసర్జనా లేదు!

జిల్లాపరిషత్ బడ్జెటంటే ఏమిటి? పంచాయతీ సమితుల మాదిరిగా వారు బడ్జెటును ఎందుకు తయారుచేయాలి? దానికోసం జి. ప. సభ్యుల కసరత్తుకారి

## అంకెల సంకుల సమరంగా జి. ప. బడ్జెట్

సమావేశమై గంటల తరబడి చర్చలు గిర్చలు జరపడమెందుకు? ఆ బడ్జెటన అటె కాగితాల దొంతరమీద అంత శ్రద్ధ శ్రద్ధ గర్జన లెందుకు; వాటివల్ల జనానికి ఒరిగే ప్రయోజనమేమిటి?

ఇవన్నీ మనకోటవామాన్యులకు అర్థ మయ్యే విషయాలు. అంతుబట్టే సంగతులు కావు. అసలీ బడ్జెటులో, అది లేకపోతే ఏమి కొంప మునిగిపోతుందో, అంత ఏమిటి అర్థమవుతుందో మనకు తెలిపేవారెవరు. ఏ కాసనసభలోనో పార్ల మెంటులోనో బడ్జెటంటే సరే, కొంతకు కొంత మనా అర్థమవుతుంది. మరెందు కొసం కాకపోయినా, పన్నులేమేమిటో తెలిసేందుకైనా కాస్త ఒళ్లు దగ్గర పెట్టుకొని వాళ్ళు చూడాలన్నట్టు. కాని ఈ జి. ప. బడ్జెటులో పన్నులు గిన్నులేమీ ఉండవుకదా? మరెందుకు ఈ బడ్జెటు?

మొన్న 19వ తేదీ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటలదాకా -ఏకబిగిని నాలుగ్గంటలసేపు జి. ప. సర్వ

—10 వ పేజీ

# 'రామన్న' రైతన్నకు చేస్తున్న సాయం ఇదేనా?

'రామన్న' రైతన్న నెత్తిన కొంగు పెట్టబోతున్నాడని బ్రహ్మాండంగా ప్రచారం జరిగింది. పత్రికలుచేసిన ఆ ప్రచారాన్ని చూచి అందరినోళ్ళల్లో నీళ్ళూరాయి. రైతుకుధర; యువకుడికి ఉద్యోగం; ఆడపడుచుకు రక్షణ; శ్రామికుడికి భద్రత; అన్నిటినీ దున్నబడి... ఒక్కటేమిటి. ఒక్కటేమిటి? రామారావుగారు రాజ్యానికి రావడమేతడవు. రాష్ట్రంలో రామ రాజ్యమే నెలకొంటుందని ప్రచారం జరిగింది. రామారావుగారి మాటలు, వాగ్దానాలుకూడా అంతటి ఆశలను రేకెత్తించాయి. ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ 'స్వీప్' కు అదే కారణం.

కాని పరిస్థితి వేరుగా తయారైంది. ఎన్నికలనాటి ఆ మాటలు, ఆశలు కలలో వినబడినట్లుగా రుజువవుతున్నది. ఏ ఒక వర్గమూ సంతృప్తిగాలేదు; అన్ని వర్గాలకు ఎదో ఒక రూపంలో, ఎదో ఒక విధంలో కష్టము నష్టము కల్పుంది ఎక్కువ తున్నది అందులో రైతు రామారావు రాజ్యంలో కిసాన్ సహాయానికి నోచు కోకపోగా నష్టానికి గురికావలసిరావడం గమనించతగినది.

రామారావు అధికారానికి రాగానే చేసిన పనికార్యం మూర్ఖంగా నిధులను స్తంభింపచేయడం. అంటే ఉద్యోగుల జీతాలు తప్ప, ఇంకదేనికీ చిల్లిగవ్వ ఖర్చు చేయడానికి లేదు. 1982-83 బడ్జెట్ కేటాయింపులు కూడా విడుదల కాకుండా నిలిపివేయడం ఇది అక్షేపణీయ మైన విషయం. ఉభయసభల ఆమో దించిన బడ్జెట్ పద్ధతులను స్తంభింపచేయ డానికి ప్రభుత్వానికి అధికారంలేదు; అది రాజ్యాంగరీత్యా తీవ్రమైన విషయం, అంతేగాదు, సభాధిక్కారం క్రిందకు కూడా వస్తుంది. ప్రజాస్వామ్య ప్రభుత్వంలో జరగకూడనిపని. కాని రామారావుగారు రాజ్యాంగ పరిధులు, చట్టనిబంధనలు లెక్కచేయరు; తానను కున్నది జరిగితీరాలనే నిరంకుశత్వం ఆయనది. విప్పన్న

## నిధుల స్తంభన రైతుల ప్రాణానికొచ్చింది - చెరకు రైతుకు ఎకరాకు రెండు వేలు పోతున్నది - తుఫాను బాధితులకు పంగనామం పెట్టబడుతున్నది!

చెప్పిందే వేదం అన్నవ్యవహారం ఆయనది. ఈ ఒక్కవిషయంలోనేకాదు, అనేక విష యాల్లో ఆయన రాజ్యాంగాన్ని, శాసనసభ లను ఉల్లంఘిస్తున్నారు.

ఆ విషయాలన్నీ ఇక్కడ అప్రస్తుతం. ప్రభుత్వం నిధుల స్తంభన రైతాంగానికి, ముఖ్యంగా విశాఖజిల్లా రైతాంగానికి ప్రాణాంతకంగా పరిణమించింది. ఒకటి: చెరకుకు టన్నుకు ప్రభుత్వ బాకీగా రావలసిన రూ 62-18 లు సాయ్యప్రమా దం ఏర్పడింది. రెండు: తుఫాను బాధితు లైన రైతాంగానికి అందించవలసిన సహా యం నిల్చిపోయింది. ఈరెండు రైతాం గానికి సంబంధించినంతవరకు మూలిగే నక్కమీద తాటికాయ పడినట్లే అవుతుంది. టన్ను చెరకుకు మొత్తం రూ 197-18 లు ముట్టాలి. అందులో ఫ్యాక్టరీ రూ 135 లు. ప్రభుత్వం రూ 62-18 లు ఇవ్వాలి. ఇన్నాళ్ళు ఫ్యాక్టరీ ఇవ్వవలసిందేమో ఇస్తుంది; ప్రభుత్వం ఇవ్వవలసింది నిల్చిపోతుంది. ఇది రైతులందరికీ కాదు; ముందు తోలిన వారికిమాత్రం ఆ మొత్తం రావాల్సివుంది; వెనక ఉన్న వాళ్ళ బకాయి ఎలాగూ వస్తున్నది. కొత్తూరు సహకార ఫ్యాక్టరీకి ప్రభుత్వబాకీగా మొత్తం 50 లక్షల రూపాయలు రావాలి; అందులో 13 లక్షల 80 వేలు వచ్చింది. అంతవరకు రైతులకు పూర్తిగా చెల్లించారు. 36 లక్షల రూపాయలు రాకుండా నిల్చిపో యింది. కొత్తబడ్జెట్‌లో ఏప్రిల్ తరువాత కొంత వస్తుందా అంటే ఫ్యాక్టరీవాళ్ళు నమ్మకంగా చెప్పలేకున్నారు. ఈ పరి స్థితిలో రైతు ఏమిచేయాలి? ఎక్కడ చూడాలి?

టన్నుకు 62 రూపాయలంటే చిన్న మొత్తం కాదు; ఎకరాకు రూ 2500 లు పోతుంది. అంతనష్టాన్ని రైతు భరించ గలడా? ఎక్కువ చెరకు సాగుచెయ్యగలడా? అసెంబ్లీలో, ఏమి ఉత్సాహంతో రైతు సాగు చేయకుంటే ఫ్యాక్టరీ ఏమవుతుంది? ఇందులో ఇన్ని సమస్యలు ఇమిడివున్నాయి.

—10 వ పేజీ




# శ్రమ ఏవ జయతే

పాయకత్వం, క్రమశిక్షణ, కష్టపడి పని చేయటం—వీటి వల్ల 9వ ఆసియా క్రీడలు కళ్లు మిరుమిట్లు కొలిపే విజయాన్ని సాధించినవి. మన కార్యక్రమాలను శీఘ్రంగా నిర్వహించటంలోనూ, నిర్వహణా నైపుణ్యంలోనూ భారతదేశానికి అవి ప్రపంచ వ్యాప్తంగా అభినందనలు సమకూర్చినవి.

స్టేడియములను అతి తక్కువ కాలంలో నిర్మించాము. దేశ విదేశాలలో అనేక కోట్ల ఇళ్ళలో ప్రజలు రంగుల టెలివిజన్‌లో ఈ క్రీడలను సాక్షాత్తు అవి జరుగుతుండగా చూశారు. కంప్యూటర్లు, ఎలక్ట్రానిక్ ఎక్స్చేంజీలు, మైక్రోవేవ్, ఉపగ్రహాలను చక్కగా ఉపయోగించి విస్తృతమయిన సౌకర్యాలను కలిగించాము.

## జ్యోతిని జ్వలిస్తూ ఉంచండి



ఆసియా క్రీడల ఉత్సాహ శక్తులను జాతీయ కార్యక్రమాలకు విస్తరించండి.

మన ఆర్థిక వ్యవస్థ ముందుకు సాగుతున్నది. అభివృద్ధిని నిలబెట్టి, కోట్లాది ప్రజల కష్టాలు తగ్గించటమన్నది మన చేతుల్లో ఉంది. ఈ కృషి మనలో ప్రతి ఒక్కరూ నిర్వహించాలి.

## దేశాన్ని పటిష్టం చేసేందుకు అందరం చేతులు కలుపుదాం

davp 82/579

ఉగాదినుంచి రెండురూపాయల కిలో బియ్యం పథకం

# దొంగరవాణాకు దోహదమిస్తుంది - ధాన్యంధరలను మరీ పడగొడుతుంది!

ఉగాది (ఏప్రిల్ 14) నుండి కిలో రెండు రూపాయల వంతున కుటుంబానికి నెలకు అరవై ఐదు కిలోల బియ్యం ఇచ్చే అనే తెలుగుదేశం ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమం ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. జిల్లాలో కుటుంబాలవారీ లెక్కతీయడం పూర్తిఅయింది; కార్డులు వ్రాయడమూ దాదాపు పూర్తి అయినట్లే. ఇక గ్రామాలలోని పౌరసరఫరాల డిపోలకు బియ్యం తరలింపజేయడం, కార్డుదార్లు బియ్యం తీసుకుపోవడమే తరువాయి!

కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టింది; కాని అవ్యవస్థగా, వ్యవస్థీకరించకపోవడం, సమగ్రమైన అంచనాలు వేయకపోవడంవల్ల, ఎన్నికలు సమీపించడంవల్ల ఒక్క నెలలో ఒక్కరోజుకో అది అంతమైంది. అప్పుడు కిలో రు 1.90 లకే పంపకం చేశారు. అంతేకాదు, బంగారపుటి మొలగొలుకు బియ్యం సరఫరాచేశారు. కాని దురదృష్టవశాత్తూ అది ఒకనాటి ముచ్చటే అయింది!

అప్పుడు జిల్లాలో మొత్తం నాలుగు లక్షల కుటుంబాలకు ప్రతినెలా అరవై ఐదు కిలోల వంతున బియ్యం పంపకం అవుతాయి అంటే నెలకు పదివేల టన్నుల బియ్యం పంపిణీ చేయాల్సి వస్తుంది. సంవత్సరానికి ఆరువేల రూపాయల లోపు ఆదాయంగల ప్రతి కుటుంబానికి ఆ విధంగా బియ్యం ఇస్తారు. కుటుంబమంటే, ఇంట్లో ఎంతమంది సభ్యులైనా వుండవచ్చు; ఒకేవంట అయినప్పుడు అది ఒక కుటుంబం క్రిందికేవస్తుంది. ఒకవంటా, లేక ఒక ఇంట్లో ఒకటికిమించిన వంటలా అనేది ఆయా కరణాల హస్తలాఘవం మీద ఆధారపడివుంటుంది.

జిల్లాలో చక్కెర కార్డులే 4 లక్షల 48 వేలు. చక్కెరకార్డులంటే ఇంటికి మూడునాలుగు వుంటాయి ఊళ్లో కాపురం లేనివారి పేరుతోకూడా కార్డువుంటుంది. ఆకాశరామన్నల పేరుతో వుండివా ఆశ్చర్యంలేదు. ఆ కార్డులే నాలుగున్నర లక్షలైతే బియ్యం కార్డులు నాలుగులక్షలు రావడంలో తక్కువేముంది? అంటే బియ్యం కార్డుల సమ్మానురేవకూడా సరిగాలేదనే అనుకోవాలి; అర్హులైనవారి కంటే ఎక్కువకార్డుల వృష్టి జరిగిందనే అనుకోవాలి!

సంవత్సరాదాయం ఆరువేల రూపాయల లోపు వున్నవారు బియ్యం కార్డుకు అర్హులు. ఉద్యోగస్తులకు వసతి జీతం ఎంతో స్పష్టంగా తెలుస్తుంది. పల్లెల్లో భూమి లేని వ్యవసాయకూలీల ఆదాయమూ లెక్కగట్టడం కష్టంకాదు, వ్యాపారస్థుల ఆదాయం దేవుడు లెక్క అనుకోండి! పొలం వున్నవారికూడా ఒక సూత్రం ప్రకారం ఆదాయాన్ని నిర్ణయిస్తారు. డెల్టాలో మాగాణికి ఎకరాకు రూ 1500; మెట్టకు రు 400 లు ఆదాయంగా పరిగణిస్తారు. అట్లనే నాన్ డెల్టా ప్రాంతాల్లో మాగాణికి ఎకరాకు రూ 1000; మెట్టకు రూ 400 లు సం

—కారత 7 వ పేజీలో

అభినందన



డాక్టర్ శ్రీనివాసులు

నెల్లూరు డాక్టరు శ్రీ J. శ్రీనివాసులు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్రశాఖ అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. ఆయనకు మా అభినందనలు

# వెంకటగిరి వద్ద మరొక బస్సు దోపిడీ!

ఒక్క అతికొక బస్సుదోపిడీ! ఇదే కూడా వెంకటగిరి సమీపాన్నే!

24 తేది రాత్రి 8-30 గంటల ప్రాంతంలో ఎర్రూరువద్ద ఒక్కదారిదోపిడి మరొ వద్రాము. వెంకటగిరి బస్సును ఆపి, దోచుకున్నారట. అది ఆర్. టి. సి. బస్సుకాదు; ప్రయివేట్ బస్సుట. వెంకటగిరి యొక వాలుగమైళ్లలో [వుండగా, ఏడుగురు వ్యక్తులు గొడ్డళ్లు, ఐరిగెలతో రోడ్డుకడ్డం నిలబడి బస్సు ఆపారట. అప్పుడు బస్సులో 22 మంది ప్రయాణికులున్నారట. డ్రైవరు చిత్తరపోయి బస్సు ఆపిందే ఆలస్యంగా ఆ ఏడుగురూ బస్సులో జొరబడి, బస్సులోని వారిని భయభ్రాంతులను చేసి, వగారు డబ్బు మొత్తం దోచుకుపోయారట. పోయిన సొమ్ము ఇరువేల రూపాయల దాకా వుండవచ్చునంటున్నారు.

వెంకటగిరి పరిసరాలలో బస్సుదోపిడి జరగడం ఇది మూడోసారో, నాల్గోసారో! ప్రతి సారి పాదా ప్రయాణీకులమీదిరి బస్సులని ఎక్కడం, కొంత దూరం పోయాక కత్తులు కటార్లతో బెదిరించి, డ్రైవరునెదర్చి, ప్రయాణికుల వద్ద డబ్బు దోచుకొని పారిపోవడం జరగడం తెలిసి.

## జిల్లావార్తలు

ఈసారి పరిగెత్తి, ఐరిగెలు గొడ్డళ్లతో బస్సునే ఆటకాయించారు! లోగడ బస్సుదోపిడీ చేసిన ముఠాలు యింతదాకా యిప్పటికి పట్టుబడలేదు. మరి ఆ ముఠాలే, ఈముఠాకూడా బంధువేమైనా వున్నదేమో తెలియరాలేదు; అవి దోపిడీ ఒక్క ముఠాయే జరిపినట్లుంటే మా కుడా లేకగా దర్యాప్తుచేయవలె ఉందనరదు.

మొత్తం మీద నకిల్లాలో కూడా బస్సుల్లో రాత్రి ప్రయాణం ప్రమాదకరంగానే తయారవుతోంది. మొన్న జేవలం చంద్రగిరికిచెందిన ఒక హెడ్కానిస్టేబిల్ వెంగళరావువద్ద ఆర్. టి. సి. బస్సులోనుండి వర్షం కాల్చివేసి, పదివేల రూపాయల నగదు దోచుకొని పారిపోశి. దగ్గరలో వున్న గ్రామస్తులు అతణ్ణి పట్టుకొని పోలీసులకు అప్పగించారట. మనజిల్లాలో కూడా యింక అటువంటివి చేయాల్సివస్తుంది.

### గూడూరు పశువధ

గూడూరు సమీపాన గోగినేనిపురంలోని ఏముకలఫ్యాక్టరీ లో అక్రమంగా పశువుల్ని చంపుతున్న 19 మందిని 20 తేది పోలీసులరెస్టుచేశారు. ఫ్యాక్టరీలో రోజూ పశువధ విరివిగా జరుగుతోందని. అందువల్ల పరిసరాలుదుర్గంధభూయిష్ఠంగాతయారై దుర్భరముగా వున్నాయని కొందరు గూడూరు సబ్ కలెక్టరు డాక్టర్ ప్రకాశమూర్తికి ఫిర్యాదుచేశారట; దానిమీద ఆయన పోలీసుల పురమాయించి ఈ అరెస్టులు

—కారత 7 వ పేజీలో

# అశ్రుతర్పణం

ఈ నాటికి 40 వంవత్సరాల ఎడతెగని అనుబంధం అనురాగం ఎన్నటికీవిడలేని నా ప్రియతమ స్నేహితుడు

## శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డి

ఇక లేడంటే భరించలేని దుఃఖం, ఆవేదన.

రెడ్డిగారి పవిత్రాత్మకు

అశ్రుతర్పణం అర్పిస్తూ-

జన్మజన్మలకూ స్నేహితులుగా చేయమని

భగవంతుని ప్రార్థిస్తున్నాను.

-పుత్తి నర్సింహులు శెట్టి


# నెల్లూరు సెంట్రల్ స్కూలు సభ్యులకు మా శుభాకాంక్షలు

ఉన్నతాశయంతో మీరు విద్యాలయం స్థాపించినందుకు సంతోషం. చిన్నపిల్లలు సిరిమల్లెలు కావడానికి మీరు చేస్తున్న ప్రయత్నం విజయవంతంకావాలి. మీ కృషిఫలించి గమ్యంచేరి ఎందరో విద్యార్థులతో సంస్థ కళకళలాడాలని, నెల్లూరులో ఉత్తమ విద్యాలయం కావాలని ఆశిస్తూ, మిమ్ములను అభినందిస్తూ మా శుభాకాంక్షలనందిస్తున్నాము.

బి. చంద్రశేఖరరెడ్డి,
ఇంజనీరు – శ్రీహరికోట.

పి. యస్. యజ్ఞ. మూర్తి,
ఇంజనీరు – శ్రీహరికోట.

"మూన్నవెళ్ళేరై లు" తమిళ చిత్రంతో నాయికగా పరిచయమైన రాధిక అప్పుడు తెలుగులో చాలా బిజీ ఆర్టిస్ట్. ఆమె స్వర్గీయ ఎం. ఆర్. రాధా కుమార్తె. ఆమె తల్లి శ్రీలంక నుంచి మద్రాసు వచ్చిన తర్వాత రాధాతో పరిచయమైంది; ఆయన పోషణలోనే వుండేది. వస్తుతః ధనవంతుల కుటుంబానికి చెందిన ఆమె, రాధా వివాహవర్షంలో ఏకోటూలేకుండా వుండేది. ఆ ఇద్దరి సంతానం రాధిక. ఆమెకూడా విద్యార్థిసరాలు. లండన్‌లో హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సులో శిక్షణ పొంది వచ్చింది.

సినిమాకార అయినతర్వాత అవకాశం లేకపోయింది. తమిళ చిత్రాల్లో నటిస్తుండగానే ఆమెకు నటుడు ప్రతాప్ పోతనతో పరిచయమైంది. ఇద్దరూ కలిసి నాలుగైదు చిత్రాల్లో నటించారు. ఇద్దరి మనసులూ కలిశాయి. తరచు కలుసుకుంటుండేవారు!

ఈ విషయం తమిళ పత్రికలకు ఎక్కింది. అందరిలానే వారూ 'అవ్వే అలాంటిదేం లేదు' అన్నారు. కాని తమిళ సినిమారంగంలో ఈ విషయం ఒకటే

*

## రాధికా ప్రతాప్ పరిణయం

*

గొంగా ఈ నేపథ్యంలో పెళ్ళిచేసుకోక తప్పలేదు. దీనికి పెద్ద వారి ప్రోత్సాహం లభించింది.

రాధికా ప్రతాప్ వివాహం మొన్నటి మద్రాస్ గా. థోమ్ చర్చిలో. ఇద్దరూ ఈగాలు మార్చుకోటంతో జరిగింది. దీనికి సాక్ష్యం నటుడు ఉదయం ఈ కార్యక్రమం సుగిసిన తర్వాత, సాయంకాలం ఎల్లి రాకుంటో రిజిస్ట్రార్ ఆఫీసులో హిందూ వివాహచట్ట ప్రకారం వివాహాన్ని రిజిస్టర్ చేయించారు. దీనికి సాక్షి సంతకం చేసింది, ప్రతాప్ స్నేహితుడు శీలాను.

ఈ వివాహం రాధిక తల్లి మద్రాసులో లేనప్పుడు జరిగింది. ఆమె అమెరికాలో ఉంటున్నారు. పెళ్ళి చేసుకుంటున్నానని రాధిక తల్లికి కేబుల్ ద్వారా తెలియజేసింది. ఆమె వెంటనే మద్రాసు వచ్చి వధూవరులను ఆశీర్వదించింది.

వివాహమైనా రాధిక సినిమాల్లో నటించేందుకు ఎటువంటి అభ్యంతరం లేదన్నారు ప్రతాప్. వివాహం తరువాత నూతన వధూవరులు అమెరికాకు హనీమూన్‌కు వెళ్లారు.

# 'ఆంధ్ర కేసరి' విశిష్టంగా ఉంది!

రాజావిక్రమ్ కంబైన్స్ పతాకంపై నటుడు విజయచందర్ దర్శకత్వాన ఎట్టి బాబు 'ఆంధ్రకేసరి' చిత్రాన్ని నిర్మించారు.

## సినిమా

ఈ చిత్రాన్ని మొన్నీమధ్య పాత్రికేయులకు ప్రదర్శించారు.

'ఆంధ్రకేసరి' టంగుటూరి ప్రకాశం గారి జీవితాన్ని చిత్రంగా తీయాలని విజయచందర్‌కు తోచింది. ప్రకాశంగారి శతజయంతి ఉత్సవాల సందర్భంలోనే ఆరోజాలోనే అనాటి ముఖ్యమంత్రి 'ఆంధ్రకేసరి' చిత్రాన్ని నిర్మించేవారికి రాష్ట్ర ప్రభుత్వం ధనసహాయాన్ని కూడా అందిస్తుందని ప్రకటించారు.

టంగుటూరి ప్రకాశం పంతులుగారి మనుమడయిన విజయచందర్ ముందుకొచ్చారు. ప్రకాశంగారి ఆత్మకథను క్షుణ్ణంగా చదివి, దానిప్రకారమే చిత్రాన్ని తీశారు.

రిచర్డ్ అటెన్‌బరో 'గాంధీ' చిత్రాన్ని కొన్నికోట్లరూపాయల ఖర్చుతో, నేషనల్ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అంద

—కొంప 10 పేజీలో

## కోర్టుకెక్కిన బ్రహ్మంగారు!

'వీరబ్రహ్మేంద్రస్వామి చరిత్రం' సెన్సారువిషయమై నిర్మాత మద్రాసు హైకోర్టులో 'రిట్'పిటిషన్ వేసినవిషయం పాఠకులకు తెలుసు. వారంరోజులలోగా సెన్సారువారు సమాధానం చెప్పాలని హైకోర్టు ఆదేశించింది. అయినా గడువులోపల సెన్సారువారు నిర్మాతకు కారణాలను వివరించలేదు. దీనిపై సెన్సారువారిపై కోర్టుధిక్కారం కేసును ఎందుకువేయకూడదని మళ్ళీ హైకోర్టులో పిటిషన్ పెట్టారు. దీనికి వారంలోగా సెన్సారువారు సమాధానంచెప్పాలని హైకోర్టు జడ్జి ఆదేశించారు.

## ప్రశ్నలు-జవాబులు

సి. లక్ష్మీసుందరి — నెల్లూరు

ఎన్. టి. ఆర్. రాజకీయరంగంలో ప్రవేశించిన తర్వాత, సినిమారంగానికి నంబర్‌వన్ ఎవరు?

నంబర్ వన్ అని చెప్పటానికి వీలే కుండా వుంది. ఆయన తర్వాత నాగేశ్వరరావునే అనుకుందామా అంటే ప్రేమాభిషేకం తర్వాత ఆయన చిత్రాలు ఘనవిజయాన్ని సాధించడంలేదు. పెద్ద నిర్మాతలు ఆయనతో చిత్రాన్ని తీయటానికి వెనుకాడుతున్నారు. అయినా ఎన్.టి.ఆర్

ప్రశ్నలు

ఈ క్రింది చిరునామాకు పంపండి

Kolanu BramhanandaRao
20, Doraiswami Gramani Street,
MADRAS-600026.

తర్వాత ఎ. ఎన్. ఆర్. నే చెప్పుకోవాలి. కృష్ణకు గిరాకీ బాగానేవుంది. అయితే ఆయన చిత్రాన్ని యిదివరకటిలా ఎగబడి ఎవరూ వెనుయాలవారిగా కొనేందుకు రావటంలేదు. కొద్దికాలం పనిగా వున్నారు. కృష్ణంరాజుకు కొన్ని ఏరియాలలో మంచిమార్కెట్ వుంది. ఇక మిగిలిన కారంతా ఒకటే!

జి. మధుకుమార్ — లక్ష్మీపురం

కొత్తవిటలు పదేశ్ అశ్రమం కోరూం మెండరెడ్డిపురం, టి. నగర్. మద్రాసు-17.

ఎ. ఏడుకొండలు — తమ్మినపట్నం

లాలి భారతీయ టాకీచిత్రం ఏది? దాన్ని ఎక్కడ ప్రదర్శించారు?

—కొంప 10 వ పేజీలో

# ఎన్. టి. ఆర్. ఎందుకు అవార్డు తీసుకున్నారు?

ఎన్. టి. రామారావు సినిమాల్లో నటిస్తుండే రోజుల్లో తాను ఏ ఫిలింఫేర్ అవార్డులను పుచ్చుకోనని అన్నారు. అలాగే ఆయన అరోజుల్లో వదులుకున్నారు. ప్రజలు మెచ్చుకునే గొప్పచిత్రమని, అంతకు మించి తనకేమీ అవార్డు వద్దన్నారు.

'జ్యోతిచిత్ర' పత్రిక 'సూపర్‌స్టార్' అవార్డును ప్రవేశపెట్టింది. అందులో ఎన్.టి.ఆర్. సూపర్‌స్టార్‌గా ఎన్నికైనారు

బ్రహ్మానందరావు

'జ్యోతిచిత్ర' వారి అవార్డునందుకునేందుకు ఆయన పొందులేదు. ఎలక్షన్ ప్రచా


—కంప 10 వ పేజీలో

## మా ఆశ

నేడు సింహపురిలో ప్రారంభించబడుతున్న "నెలూరు సెంట్రల్ స్కూలు" ముద్దుకూనల నిర్మలత్వానికి ప్రతీకగా, కృషికి, శేముషికి పతాకగా దినదిన ప్రవర్థమానం కావాలని మా ఆశ!

వరిది రెడ్డి ప్రభాకర రెడ్డి బి.కాం.ఎం.ఎల్.,
నెల్లూరు

## శ్రద్ధాంజలి



నా భర్త
పెరంగావూరు రంగయ్యాచారిగారు
(గిడ్డంగివీధి - నెల్లూరు.)
6-4-82 తేది పరమపదించిరి.
27-3-83 తేది వారి ప్రథమవర్ధంతి సందర్భములో
ఆయన పవిత్రాత్మకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము

పి. వనమ్మ (భార్య)

కుమారులు — కోడళ్ళు
కుమార్తె — అల్లుడు, మనుమలు మనుమరాండ్రు

రాశి సిమెంటు

అసలైనవినియోగదార్లకు
మాత్రమేవిక్రయించుసంస్థ
దేవరాయ ఏజెన్సీస్
H.O. పొగతోట, B.O. దర్గామిట్ట
నెల్లూరు
ఫోన్: 4343.

Lr. No. S E,O,NLR/RA II U I/D. No. 1236/83
Dt. 17-3-83

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థ
ఆపరేషన్ సర్కిలు, నెల్లూరు

### ప్రకటన

రాపూరు, పొదలకూరు, ఆత్మకూరు, ఉదయగిరి, బుచ్చి మరియు నెల్లూరు తాలూకాలలో 8 K. M. లోని గ్రామముల విద్యుత్ వినియోగదారులకు యిందుమూలముగా తెలియచేయుట :-

ఈ దినమువరకు పైకనుపరచిన విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ వినియోగ బిల్లులు/కార్డులు మొదలగునవి ఎలక్ట్రిసిటీ రెవిన్యూ కార్యాలయము నెల్లూరు, కావలి, గూడూరుల నుండి జారీచేయబడుచున్నవి. 1983 ఏప్రిల్ 1వ తేది నుండి పైకనుపరచిన గ్రామములకు విద్యుత్ వినియోగపు బిల్లులు/కార్డులు మొదలగునవి నెల్లూరు (నార్త్) ఎలక్ట్రిసిటీ రెవిన్యూ కార్యాలయము నుండి జారీచేయబడునట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థ ఉత్తర్వు నెం. 710 తేది 16-9-82 ప్రకారము నిర్ణయించబడినది.

యిందులకు సంబంధించిన సిబ్బంది ఉత్తర ప్రత్యుత్తరములు 1-4-83 తేది నుండి యీ క్రింది కార్యాలయమునకు జరుపవలసినదిగా తెలుపడమైనది. యిందులకు తమసహకారము అందజేయవలసినదిగా కోరుచున్నాము

అసిస్టెంటు అకౌంట్సు ఆఫీసరు ఎలక్ట్రిసిటీ రెవిన్యూ కార్యాలయము 23/1193 చెక్కేమిట్ట, నెల్లూరు-3.

ఆజ్ఞ
బి. బలరామరెడ్డి
సూపరింటెండింగ్ ఇంజనీరు
ఆపరేషన్ సర్కిలు, నెల్లూరు

# మాటకచేరి

(2 వ పేజి తరువా)

అస్త్రీహస్వర్దేవ: పుంచేగించే అమ్మాయికి అందులో భాగం యివ్వాలికదా. కాబట్టి యివ్వడు అస్త్రి లేదగనుక కట్నంలేదు" అని అంటే, ఎంత పెద్దరికిన పెళ్ళికొడుకైనా ఏటూటికా కలవుగా కుర్చుంటావనే గ్యారంటీ ఎక్కడుంది చెప్పండి?

అసలు ఆ వాళ్లలో వగాదికనగం మందికి అస్త్రిలేదేవవ్వాదు. అస్త్రిలో అదవాళ్ళకు హక్కేమిటి: వగవాళ్ళకు హక్కేమిటి: దానికి వరకట్నానికి మునేమిటి: ఒకటుంటే మరొకటి లేకుండా పోవడమేమిటి? అస్త్రిహక్కును వృత్తిన చెయ్యాలిద్ద వరకట్నం. వరకట్నాలు అన్ని అవమానకరాలు, దురాచారాలకు మూలం ప్రయివేటు అస్త్రి అయినప్పుడు, అస్త్రిహక్కుతో వరకట్నం రూపుమాపుతామనడం అర్థంలేని, అశాస్త్రీయమైనమాట.

రామారావుగారు అదవడపులకు ఆస్త్రిహక్కు యివ్వమాలేరు, వరకట్నాన్ని రూపుమాపమాలేరు. స్త్రీలకు అస్త్రిహక్కు కల్పించడమన్నది రాష్ట్రప్రభుత్వం చేతిలోని పనికాదు; అందుకు పార్లమెంటు ఆమోదించవలిసిరావలి. పార్లమెంటు ఆమోదం ఎటూరాదుగనుక, ఆ పాపం దానిమీదికే పోతుంది. ఆడపడుచులకు అస్త్రిహక్కు కల్పించకుండా పార్లమెంటు అడ్డుపడింది కాబట్టే వరకట్న దురాచారాన్ని అరికట్టలేక పోతున్నామంటూ, ఆ నేరాన్ని పార్లమెంటు నెత్తికే ఎత్తనున్న "పాపం పాపం ఎందుకొండలేదంటే, గద్దె అడ్డొచ్చింది" అన్న కథగా తయారుచేయబోతున్నారు ఈ రెండు వనమ్మల్ని రామారావుగారు.

కనుక ఆడపడుచులకు ఆస్త్రిహక్కు గానీ, వరకట్నాన్ని రూపుమాపడంగానీ- రెండూ రెండు మాటకారుగామాత్రమే మనకు మిగిలిపోవడం ఖాయం!

o o o

'మిస్‌నెల్లూరు' పోటీలు నిర్వహించబోతున్నామంటూ రోటరీ, లయన్స్, బ్యాంక్ ఆఫ్ బరోడా మహాశయులు ఎగబడడం చూస్తుంటే, 'ఔరా' అని ముక్కుమీద వేలేసుకోవల్సివస్తూంది! రేపు 27 తేది రొజ్జ కొనమ్మ్యమ్మ మహిళా కళాశాలాభవనంలో సింహపురి సుందరీమణులకు అందాలపోటీలు పెట్టి, ఈ నెల్లూరు నగరాన్ని యినుక్రెంటుగా ఉద్ధరించెయ్యాలనే ఉత్సాహంతో ఉరకలు వేస్తున్నట్లున్నాయీ సంస్థలు!

లయన్స్‌కు పనిలేయ్యంది-వాళ్ళ వాళ ప్రచారసాధనం. వ్యక్తిగత సేవాసంస్థగా నెల్లూరులో అతిలోయంతో పేరుపేరు గడించుకొన్న రోటరీక్లబ్బుకు, బలహీన వర్గాలసముద్ధరణకోసం జాతీయం చేయబడిందని చెప్పుకుంటున్న బ్యాంకుల్లో ఒకటైన బ్యాంక్ ఆఫ్ బరోడాకు ఈ బుద్ధెందుకు పుట్టిందో అర్థంకావడం లేదు. అంతమైన అమ్మాయిల పొంపులు హావభావాలు, సొగసులు పోయగాలనకొలతల్నీ, చేరిజాతి, 'అందాలరాణి' అనే బిరుదాన్ని అలంకరించే అమ్మాయిపేరు 'సంఘసేవా కార్యక్రమా'నికి ఈ సంస్థలుకూడా పరుగెత్తి సిద్ధమయ్యాయంటే ఆశ్చర్యం, దాంతోపాటు కించిత్ విచారంకూడా కల్గుతున్నాయి. ఈ పోటీలు మొత్తం మహిళా లోకాన్ని అవమానించడం తప్ప మరేమీ కాదు!

స్త్రీని స్త్రీగా చూడలేని, గౌరవించలేని దగుల్బాజీ సమాజాలలో స్త్రీకి వినోదంగా కేలామణి అర్హత ఉన్నాయీ అందాలపోటీలు. స్త్రీని అంగడిబొమ్మగా, ఆటవస్తువుగా, వ్యాపారప్రచారసాధనంగా ఉపయోగించుకునే బూర్జువా నాగరికతకు చిహ్నం. అమెరికా వంటి పెట్టుబడిదారీ సమాజాలలో వెర్రితలలు వేస్తున్న ఈ పశ్చిమసంస్కృతిని మనం గుడ్డిగా దిగుమతి చేసుకొని అనుసరిస్తున్నాం. ఒంటినిండా గుడ్డకు, కడుపు నిండా తిండికి నోచుకోలేని అభాగినులు, అనాధలు కోట్లాదిమంది ఉన్న ఈ దరిద్ర దేశంలో 'అందాలరాణుల'కు విలువేమిటి? పొట్టకూటికోసం హోటళ్లలో నటించవలసి వారు నాటి కూలిడబ్బులతో ఉళ్లూరే పల్లె పడుచు జీవితంలో ఈ అందాలపోటీల అర్థమేమిటి? రోజంతా ఒళ్లొల్లా తిరిగి తిప్పమెత్తుకు వ్యాకులపడుతుండని విరాగ్యకు రాలి నిరుపేదగ్రామీణులతో ఈ అందాల పోటీలకు సంబంధమేమిటి?

ఒకవైపు స్త్రీకి ప్రత్యేక హక్కులంటూ, అత్యాచారాలు మానభంగాలు పెరిగిపోతున్న సమాజంలో ఉన్నాం మనం. వయసొచ్చిన అమ్మాయి ఒంటరిగా వీధిలో తిరగలేని పరిస్థితి. అలాంటి రోజుల్లో 'మిస్ నెల్లూరు' పేర్లతో పోటీలు నిర్వహించడానికి సిద్ధమవుతున్నారంటే, దీని వెనుక దాగిన దురుద్దేశం ఎవరు గ్రహించలేరు? నెల్లూరు మహిళలందరూ నిరసించవలసిన, బహిష్కరించవలసిన కార్యక్రమం ఇది. దీన్ని రోటరీ, బ్యాంక్ ఆఫ్ బరోడావారు విరమించుకోగలరని ఆశిస్తున్నాం.

—గోపి

ఇదే [ కోట పై వారం చూడండి!

ఫోన్స్: నెల్లూరు 3293
కోవూరు 94

## నెల్లూరు రీట్రేడింగ్ కంపెనీ

పాలిటెక్నిక్ ఎదురుగా

నెల్లూరు - 524 005

# నెల్లూరు సెంట్రల్ స్కూలు

## 20-3-1983 తేది ప్రారంభింపబడిన శుభసందర్భంలో

## మా హృదయపూర్వక శుభాకాంక్షలు

### ప్రకాష్ ఎలక్ట్రానిక్స్

ఆథరైజ్డ్ డీలర్లు: క్రాంప్టన్ గ్రీవ్స్ & శాంక్ టి. వి.

మద్రాసు బస్టాండుదగ్గర - నెల్లూరు-3

### ఎం. వరప్రసాదరెడ్డి

సివిల్ కంట్రాక్టర్

వరకవిపూడి

### శివనాథ అండ్ కో.,

ఆథరైజ్డ్ డీలర్లు: బజాజ్ ఎలక్ట్రికల్ గూడ్స్ & ఉషా ఫ్యాన్స్

ట్రంకురోడ్డు - నెల్లూరు ఫోన్: 3792.

### గజాని ఏజన్సీస్

ఆథ రైజ్డ్ డీలర్లు: ఫిలిప్స్ ల్యాంప్స్

చిన్నబజారు - నెల్లూరు

### రాఘవేంద్ర హార్డ్‌వేర్స్

ఆథరైజ్డ్ డీలర్లు: కోరమాండల్ పెయింట్స్ & హార్డ్‌వేర్ సామాన్లు

ప్రకాష్ ఎలక్ట్రానిక్స్ ప్రక్కన - నెల్లూరు-3

### కాంతి స్టోర్స్

అన్నిరకముల ఫ్యాన్సీ సామానులు అమ్మబడును

రేన్-II శ్రీహరికోట

ప్రొప్రయిటర్: జాకీర్ అహమద్.

### సాయిబాబా సైకిల్ మార్టు

డీలర్లు: ర్యాలీ, హంబర్, బి.ఎస్.ఎ., హీరో సైకిళ్ళు, సైకిల్ స్పేర్‌పార్టులు

ట్రంకురోడ్డు - నెల్లూరు

### కామాక్షి స్టీల్స్

హోల్‌సేల్ ఇనుప వ్యాపారము మరియు సిమెంటు డీలర్లు

ట్రంకురోడ్డు - నెల్లూరు-3

Edited, Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, Thipparajuvari Street, Nellore-1. (A. P.)